# నిర్గమ కాండము 5వ అధ్యాయము

## ఫరో ఆగ్రహము

1తరువాత మోషే అహరోనులు వచ్చి ఫరోను చూచి – ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా – అరణ్యములో నాకు ఉత్సవము చేయుటకు నా జనమును పోనిమ్మని ఆజ్ఞాపించుచున్నాడనిరి .2 ఫరో నేను అతని మాటవిని ఇశ్రాయేలీయులను పోనిచ్చుటకు యెహోవా ఎవడు? నేను యెహోవాను ఎరుగను, ఇశ్రాయేలీయులను పోనీయననెను. 3 అప్పుడు వారు – హెబ్రీయుల దేవుడు మమ్మును ఎదుర్కొనెను, సెలవైనయెడల మేము అరణ్యములోనికి మూడు దినముల ప్రయాణమంత దూరముపోయి మా దేవుడైన యెహోవాకు బలి అర్పించుదుము; లేనియెడల ఆయన మామీద తెగులుతోనైనను ఖడ్గముతోనైనను పడునేమో అనిరి 4 అందుకు ఐగుప్తురాజు – మోషే అహరోనూ, ఈ జనులు తమ పనులను చేయకుండ మీరేల ఆపుచున్నారు? మీ బరువులు మోయుటకు పొండనెను. 5 మరియు ఫరో – ఇదిగో ఈ జనము ఇప్పుడు విస్తరించియున్నది; వారు తమ బరువులను విడిచి తీరికగా నుండునట్లు మీరు చేయుచున్నారని వారితో అనెను. 6 ఆ దినమున ఫరో ప్రజలపైనున్న కార్యనియామకులకును వారి నాయకులకును ఇట్లు ఆజ్ఞాపించెను 7– ఇటుకలు చేయుటకు మీరు ఇక మీదట ఈ జనులకు గడ్డి ఇయ్యకూడదు, వారు వెళ్లి తామే గడ్డి కూర్చుకొనవలెను. 8 అయినను వారు ఇదివరకు చేసిన యిటుకల లెక్కనే వారి మీద మోపవలెను, దానిలో ఏమాత్రమును తక్కువ చేయవద్దు; వారు సోమరులు గనుక – మేము వెళ్లి మా దేవునికి బలి నర్పించుటకు సెలవిమ్మని మొఱ పెట్టు చున్నారు. 9 ఆ మనుష్యుల చేత ఎక్కువ పని చేయింపవలెను, దానిలో వారు కష్ట పడవలెను, అబద్ధపు మాటలను వారు లక్ష్యపెట్ట కూడదనెను.

**Exodus 5 ;*Pharaoh's displeasure, He increases the tasks of the Israelites.*** 5:1 And afterward Moses and Aaron went in, and told Pharaoh, Thus saith the LORD God of Israel, Let my people go, that they may hold a feast unto me in the wilderness. 5:2 And Pharaoh said, Who *is* the LORD, that I should obey his voice to let Israel go? I know not the LORD, neither will I let Israel go. 5:3 And they said, The God of the Hebrews hath met with us: let us go, we pray thee, three days' journey into the desert, and sacrifice unto the LORD our God; lest he fall upon us with pestilence, or with the sword. 5:4 And the king of Egypt said unto them, Wherefore do ye, Moses and Aaron, let the people from their works? get you unto your burdens. 5:5 And Pharaoh said, Behold, the people of the land now *are* many, and ye make them rest from their burdens. 5:6 And Pharaoh commanded the same day the taskmasters of the people, and their officers, saying, 5:7 Ye shall no more give the people straw to make brick, as heretofore: let them go and gather straw for themselves. 5:8 And the tale of the bricks, which they did make heretofore, ye shall lay upon them; ye shall not diminish *ought* thereof: for they *be* idle; therefore they cry, saying, Let us go *and* sacrifice to our God. 5:9 Let there more work be laid upon the men, that they may labour therein; and let them not regard vain words.

## ఇశ్రాయేలీయుల దురవస్థ

10 కాబట్టి ప్రజలు కార్యనియామకులును వారి నాయకులును పోయి ప్రజలను చూచి – నేను మీకు గడ్డి ఇయ్యను; 11 మీరు వెళ్లి మీకు గడ్డి యెక్కడ దొరుకునో అక్కడ మీరే సంపాదించుకొనుడి, అయితే మీ పనిలో నేమాత్రమును తక్కువ చేయబడదని ఫరో సెలవిచ్చెననిరి. 12 అప్పుడు ప్రజలు గడ్డికి మారుగా కొయ్య కాలు కూర్చుటకు ఐగుప్తు దేశమందంతటను చెదరి పోయిరి. 13మరియు కార్యనియామకులు వారిని తర్వపెట్టి – గడ్డి ఉన్నప్పటివలెనే యేనాటిపని ఆనాడే ముగించుడనిరి. 14 ఫరో కార్యనియామకులు తాము ఇశ్రాయేలీయులలో వారి మీద ఉంచిన నాయకులను కొట్టి – ఎప్పటివలె మీ లెక్క చొప్పున ఇటుకలను నిన్న నేడు మీరు ఏల చేయించలేదని అడుగగా 15 ఇశ్రాయేలీయుల నాయకులు ఫరో యొద్దకు వచ్చి – తమ దాసుల యెడల తమ రెందుకిట్లు జరిగించు చున్నారు? 16 తమ దాసులకు గడ్డినియ్యరు అయితే ఇటుకలు చేయుడని మాతో చెప్పుచున్నారు; చిత్తగించుము,వారు తమరి దాసులను కొట్టుచున్నారు; అయితే తప్పిదము తమరి ప్రజలయందేయున్నదని మొఱపెట్టిరి. 17 అందుకతడు – మీరు సోమరులు అందుచేత – మేము వెళ్లి యెహోవాకు బలినర్పించుటకు సెలవిమ్మని మీరడుగు చున్నారు. 18 మీరు పొండి, పనిచేయుడి, గడ్డి మీకియ్యబడదు, అయితే ఇటుకల లెక్క మీరప్పగింపక తప్పదని చెప్పెను. 19 – మీ ఇటుకల లెక్కలో నేమాత్రమును తక్కువ చేయవద్దు, ఏనాటి పని ఆనాడే చేయవలెనని రాజు సెలవియ్యగా, ఇశ్రాయేలీయుల నాయకులు తాము దురవస్థలో పడియున్నట్లు తెలిసికొనిరి. 20 వారు ఫరో యొద్దనుండి బయలుదేరి వచ్చుచు, తమ్మును ఎదుర్కొనుటకు దారిలో నిలిచియున్న మోషే అహరోనులను కలిసి కొని 21 – యెహోవా మిమ్ము చూచి న్యాయము తీర్చును గాక; ఫరో యెదుటను అతని దాసుల యెదుటను మమ్మును అసహ్యులనుగా చేసి మమ్ము చంపుటకై వారిచేతికి ఖడ్గమిచ్చితిరని వారితో అనగా 22 మోషే యెహోవా యొద్దకు తిరిగి వెళ్లి – ప్రభువా, నీవేల ఈ ప్రజలకు కీడు చేసితివి? నన్నేల పంపితివి? 23 నేను నీ పేరట మాట లాడుటకు ఫరో యొద్దకు వచ్చినప్పటినుండి అతడు ఈ జనులకు కీడే చేయుచున్నాడు, నీ జనులను నీవు విడిపింపను లేదనెను.

***The sufferings of the Israelites, Moses' complaint to God***. 5:10 And the taskmasters of the people went out, and their officers, and they spake to the people, saying, Thus saith Pharaoh, I will not give you straw. 5:11 Go ye, get you straw where ye can find it: yet not ought of your work shall be diminished. 5:12 So the people were scattered abroad throughout all the land of Egypt to gather stubble instead of straw. 5:13 And the taskmasters hasted *them,* saying, Fulfil your works, *your* daily tasks, as when there was straw. 5:14 And the officers of the children of Israel, which Pharaoh's taskmasters had set over them, were beaten, *and* demanded, Wherefore have ye not fulfilled your task in making brick both yesterday and to day, as heretofore? 5:15 Then the officers of the children of Israel came and cried unto Pharaoh, saying, Wherefore dealest thou thus with thy servants? 5:16 There is no straw given unto thy servants, and they say to us, Make brick: and, behold, thy servants *are* beaten; but the fault *is* in thine own people. 5:17 But he said, Ye *are* idle, *ye are* idle: therefore ye say, Let us go *and* do sacrifice to the LORD. 5:18 Go therefore now, *and* work; for there shall no straw be given you, yet shall ye deliver the tale of bricks. 5:19 And the officers of the children of Israel did see *that* they *were* in evil *case,* after it was said, Ye shall not minish *ought* from your bricks of your daily task. 5:20 And they met Moses and Aaron, who stood in the way, as they came forth from Pharaoh: 5:21 And they said unto them, The LORD look upon you, and judge; because ye have made our savour to be abhorred in the eyes of Pharaoh, and in the eyes of his servants, to put a sword in their hand to slay us. 5:22 And Moses returned unto the LORD, and said, Lord, wherefore hast thou *so* evil entreated this people? why *is* it *that* thou hast sent me? 5:23 For since I came to Pharaoh to speak in thy name, he hath done evil to this people; neither hast thou delivered thy people at all.